క్లుప్తంగా

గ్రామీణ ప్రాంతాలు క్రీడలకు నిలయాలు


పొదలాడ జీఎస్ నగర్‌లో షటిల్ ఇండోర్ స్టేడియం ప్రారంభించిన ఎమ్మెల్యే రాపాక

రాజోలు: గ్రామీణ ప్రాంతాలు క్రీడలకు నిలయాలుగా మారుతున్నాయని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం పొదలాడలోని జీఎస్ నగర్‌లో నూతనంగా నిర్మించిన చెల్లుబోయిన వెంకట సీతారత్నం ఇండోర్ షటిల్ స్టేడియాన్ని ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ షటిల్, క్రికెట్ శిక్షణ కోసం ఇండోర్ స్టేడియాలు, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ కోర్టులు ఏర్పాటు చేసేందుకు ముందుకు వచ్చే క్రీడాభిమానులకు ప్రభుత్వ సహకారం ఉంటుందన్నారు. షటిల్ క్రీడపై ఉన్న అభిమానంతో ఇండోర్ షటిల్ స్టేడియం నిర్మాణం చేసిన ఉపాధ్యాయుడు సీహెచ్ వెంకట రమణారావును ఎమ్మెల్యే రాపాక అభినందించారు. ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి, మాజీ సర్పంచ్ పాటబళ్ల రాము, నాయకులు కంచి వెంకటరమణ, గుబ్బల మనోహర్, బొంతు రమేష్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానం


వీరవెంకట సత్యనారాయణ

ఆత్రేయపురం: గ్రామానికి చెందిన పేరూరి వీవీ సత్యనారాయణ (68) ఆదివారం మృతి చెందారు. దీంతో ఆయన నేత్రాలను వారి కుటుంబ సభ్యులు కాకినాడ బాదం బాలకృష్ణ ఐబ్యాంకుకు అందించారు. మృతుడు సత్యనారాయణకు భార్య పద్మావతి, కుమారుడు, కుమార్తె ఉన్నారు.

ఖబరస్తాన్‌కు స్థలం మంజూరుకు వినతి

ఆలమూరు: మండలంలోని నర్శిపూడిలో ముస్లింలకు (ఖబరస్తాన్) శ్మశాన వాటిక నిర్వహణకు స్థలం మంజూరు చేయాలని కోరుతూ ఆగ్రామ కమిటీ ముస్లిం సమాఖ్య సభ్యులు సోమవారం కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డికి వినతిపత్రాన్ని అందజేశారు. పినపళ్లలోని పశువుల ఆస్పత్రి వద్ద వైఎస్సార్ సీపీ సీనియర్ నేత చల్లా వెంకట సుబ్రహ్మణ్యం నేతృత్వంలో ముస్లింలు ఎమ్మెల్యే జగ్గిరెడ్డిని కలిసి గ్రామంలో శ్మశానవాటికకు సరిపోయే స్థలం లేకపోవడంపై వారు ఆవేదన వ్యక్తం చేశారు. గ్రామంలో సుమారు 70 ముస్లిం కుటుంబాలు ఉండగా దాదాపు 300 మంది సభ్యులు జీవనం సాగిస్తున్నారు. పూర్వం ముస్లింలకు కేటాయించిన ఎనిమిది సెంట్ల భూమి సరిపోవడం లేదన్నారు. ప్రభుత్వం నిధులు మంజూరు చేయించి స్థలం కొనుగోలు చేసి తమకు కేటాయించాలని వారు విజ్ఞప్తి చేశారు. ముస్లింల సమస్యలపై రాష్ట్ర ప్రభుత్వానికి నివేదించి పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. సీఎం జగన్ ఎల్లప్పుడు ముస్లిం మైనారిటీలకు అండగా ఉంటారని తెలియజేశారు.

తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక నిధులు

సఖినేటిపల్లి: నియోజకవర్గంలో తాగునీటి ఎద్దడి నివారణకు ప్రత్యేక నిధులు కేటాయించి పనులు చేపట్టామని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం మండలంలోని వీవీ మెరకలో రూ.30 లక్షల నిధులతో నిర్మించిన తాగునీటి ట్యాంకును ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ నియోజకవర్గంలోని రక్షిత తాగునీటి ప్రాజెక్టుల్లో మరమ్మతులకు, ఇతర పనులకు నిధులు కేటాయించామన్నారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, ఎంపీడీఓ భీమారావు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, కె.నాగేశ్వరరావు పాల్గొన్నారు.

ఘనంగా ఉరుసు ఉత్సవం

మామిడికుదురు: కొమరాడలో సయ్యద్ మొహ్మద్ ఖాదర్ షరీఫ్ ఖాదరి ఉర్ఫ్ హాజీ మస్తాన్ బాబా 'కంబల్ పోష్' ప్రార్థనా స్థలం వద్ద హజరత్ మహబూబ్ సుబహానీ, కరీముల్లాషా ఖాదరి వార్ల ఉరుసు ఉత్సవం సోమవారం ఘనంగా జరిగింది. దీనిలో భాగంగా మగటపల్లిలోని జనాబ్ షేక్ గౌస్ స్వగృహం నుంచి ఫకీర్ల సమ్మేళనంతో గంధం ఊరేగించారు. కొమరాడ డ్యామ్ సెంటర్ వరకు ఈ ఊరేగింపు జరిగింది. ప్రార్థనా స్థలం ట్రస్టీ ఎండీవై షరీఫ్ ఆధ్వర్యంలో మగ్‌రిబ్ నమాజ్ అనంతరం శాంతి, శుభం, సౌభ్రాతృత్వం కోరుతూ (ఫాతెహా) ప్రార్థనలు జరిగాయి.

చెత్త వల్లే విషజ్వరాలు

అంబాజీపేట: మేజర్ పంచాయతీ అయిన మాచవరంలో పేరుకుపోయిన చెత్తవల్ల ప్రజలు విషజ్వరాల బారిన పడుతున్నారని కాంగ్రెస్ పార్టీ నాయకులు అన్నారు. అంబాజీపేట తహసీల్దార్ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన స్పందనలో మాచవరంలో పేరుకుపోయిన చెత్తను తొలగించి, సమస్యను పరిష్కరించాలని కోరుతూ వినతి పత్రాన్ని అందజేశారు. చెత్త సమస్యను పది రోజుల్లోగా పరిష్కరించాలని లేని పక్షంలో పార్టీ ఆధ్వర్యంలో రిలే దీక్షలు చేపడతామన్నారు. అనంతరం డిమాండ్లతో కూడిన వినతిపత్రాన్ని ఇన్‌చార్జి తహసీల్దార్ పి.నాగ పద్మలక్ష్మికి అందజేశారు.

సురక్షతో ఆరోగ్య భద్రత

ఎమ్మెల్యే చిట్టిబాబు

మామిడికుదురు: జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా ప్రతి ఒక్కరికి ప్రభుత్వం ఆరోగ్య భద్రత కల్పిస్తోందని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. పెదపట్నంలంకలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని సోమవారం ఎమ్మెల్యే ప్రారంభించారు. అక్కడ ఏర్పాటు చేసిన స్టాల్స్‌ను పరిశీలించారు. గర్భిణిలకు సామూహిక సీమంతాలు చేశారు. గర్భిణులు, బాలింతలకు ప్రభుత్వం పౌష్టికాహారం అందిస్తూ వారికి అండగా నిలుస్తుందన్నారు. బాలిక, శిశు మరణాలను పూర్తిగా నిరోధించడం, లక్ష్యంగా పని చేస్తుందన్నారు. ఆరోగ్య సురక్షలో అన్న వ్యాధులకు పరీక్షలు చేస్తారని, అత్యవసర కేసులను రిఫర్ చేస్తారని చెప్పారు. కార్యక్రమంలో సర్పంచ్ సుందర నీడి చిన్ని, ఎంపీడీఓ కె.వెంకటేశ్వరరావు, తహసీల్దార్ రియాజ్ హుస్సేన్, పీహెచ్‌సీ వైద్యాధికారి కేజే ప్రశాంత్, పార్టీ నేతలు కొమ్ముల సూరిబాబు తదితరులు పాల్గొన్నారు.


పెదపట్నంలంకలో సామూహిక సీమంతాలు చేస్తున్న ఎమ్మెల్యే చిట్టిబాబు


కొత్తపేటలో వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న అముడా చైర్మన్ దేవిడ్‌రాజు

సఖినేటిపల్లి: రాష్ట్ర ప్రభుత్వం ప్రజారోగ్యానికి పెద్దపీట వేస్తుందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం వీవీ మెరకలో ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఎమ్మెల్యే రాపాక ప్రారంభించారు. సర్పంచ్ ఓగూరి రత్నకుమారి అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సీఎం జగన్ రూపకల్పన చేశారన్నారు. దివంగత వైఎస్సార్ అమలు చేసిన ఆరోగ్యశ్రీ ద్వారా ఎందరో నిరుపేదలకు గుండె ఆపరేషన్లు చేయించుకున్నారన్నారు. 108, 104, 102 సర్వీసులతో పాటు, ఫ్యామిలీ డాక్టర్ సేవలను అందుబాటులోకి తీసుకువచ్చారన్నారు. ఎంపీపీ వీరా మల్లిబాబు, తహసీల్దార్ వై.రామకుమారి, జాన శంకరరావు, నెడ్‌క్యాప్ డైరెక్టర్ పాటి శివకుమార్, కె.నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

కొత్తపేట: స్థానిక గ్రామ సచివాలయం-2 పరిధిలోని జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేక వైద్య శిబిరాన్ని సోమవారం స్థానిక జెడ్పీ బాలికోన్నత పాఠశాలలో నిర్వహించారు. ఈ శిబిరాన్ని అముడా చైర్మన్ డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ గూడపాటి రమాదేవి ప్రారంభించారు. తహసీల్దార్ జీడీ కిషోర్‌బాబు అధ్యక్షతన జరిగిన సభలో చైర్మన్ డేవిడ్‌రాజు, జెడ్పీటీసీ రమాదేవి మాట్లాడుతూ అనారోగ్యంతో ఏ ఒక్కరూ బాధపడకూడదు.. ముందుగానే తగిన జాగ్రత్తలు తీసుకుని వైద్యం పొందడం ద్వారా ఆరోగ్య జీవనం గడపాలనే సత్‌సంకల్పంతో సీఎం జగన్ 'జగనన్న ఆరోగ్య సురక్ష' పథకాన్ని అమలు చేస్తున్నారని అన్నారు. వానపల్లి పీహెచ్‌సీ వైద్యులతో పాటు స్పెషలిస్టులు, సిబ్బంది శిబిరానికి వచ్చిన ప్రజలకు వివిధ పరీక్షలు చేసి, మందులు అందజేశారు. కార్యక్రమంలో స్థానిక వైఎస్సార్ సీపీ నాయకులు, సచివాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

రాజోలు: కడలి గ్రామ సచివాలయం-2 పరిధిలోని జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాన్ని స్థానిక ఉన్నత పాఠశాల ఆవరణలో నిర్వహించారు. సర్పంచ్ చొప్పల గుణనాథ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఏఎంసీ చైర్‌పర్సన్ గుబ్బల రోజారమణి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. సుమారు 543 మందికి వైద్య పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, కంచర్ల శేఖర్, బండారు కాశీ, మట్టా ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

ఆలమూరు: బడుగువానిలంక గ్రామ సచివాయం పరిధిలో తహసీల్దార్ ఐపీ శెట్టి, ఎంపీడీవో కె.జాన్ లింకన్ ఆధ్వర్యంలో సోమవారం జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరం ఏర్పాటు జరిగింది. ఈ కార్యక్రమంలో కార్పొరేట్ ఆస్పత్రికి చెందిన ప్రత్యేక వైద్య నిపుణులు ఈ.మౌళి, పి.వసంత లక్ష్మి, అరుణతో పాటు స్థానిక వైద్యులు షమీ ఉన్నీసా, ఆర్.మల్లికార్జున, పి.భవానీ శంకర్, డి.సువర్చలాదేవి, శిరీష పాల్గొని 345 మందికి మెరుగైన వైద్య సేవలు అందించారు. వ్యాధి తీవ్రత అధికంగా ఉన్న ఐదుగురిని గుర్తించి వైఎస్సార్ ఆరోగ్యశ్రీ పథకం ద్వారా రాజమహేంద్రవరం ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. గ్రామ పంచాయతీ ఈఓ సుప్రియ, ఎంపీహెచ్‌ఈఓ కె.జ్యోతి కుమార్, హెల్త్ ఎడ్యుకేటర్ బి.సూర్యనారాయణ, సూపర్వైజర్లు పి.శివప్రసాద్, ఆర్.బాలామణి తదితరులు పాల్గొన్నారు.

పి.గన్నవరం: జగనన్న ఆరోగ్య సురక్షలో భాగంగా స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణలో సోమవారం వైద్య శిబిరాన్ని సర్పంచ్ బొండాడ నాగమణి ప్రారంభించారు. వైద్య నిపుణులు కె.సుబ్బరాజు, కార్తీక్‌రెడ్డి, రియాతున్నీషా బేగం, సతీష్ తదితరులు 318 మందికి వైద్య సేవలు పరీక్షలు చేసి, మందులు అందజేశారు.

అంబాజీపేట: చిరతపూడిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని సోమవారం ఎంపీపీ వెంకటేశ్వరరావు, సర్పంచ్ కోట బేబీరాణి, వైస్ ఎంపీపీ నేతల నాగరాజు పరిశీలించారు. వారు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష ద్వారా మెరుగైన వైద్య సేవలు అందుతాయన్నారు. రోగులకు ఏమైన సమస్యలుంటే వాటిని యాప్‌లో నమోదు చేసి టోకెన్ ఇస్తారన్నారు. గ్రామంలో నిర్వహించే మెగా వైద్య శిబిరంలో అన్ని రకాల రోగాలకు ప్రత్యేక వైద్య నిపుణులు వస్తారని, ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. కార్యక్రమంలో వార చిట్టిబాబు, లూటికుర్తి శ్రీనివాస్, బీర రాంబాబు, నేతల సత్యనారాయణ, యడ్ల సత్యనారాయణ, ఏఎన్ఎంలు, ఆశాలు, వలంటీర్లు పాల్గొన్నారు.

ఆత్రేయపురం: ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని జిల్లా వైఎస్సార్ సీపీ ఎస్సీ సెల్ చైర్మన్ కప్పల శ్రీధర్, సర్పంచ్ పాలా నాగేశ్వరరావు, ఎంపీటీసీ పాల వెంకటరమణ అన్నారు. మండలంలోని నార్కెడ్‌మిల్లిలో ఆరోగ్య సురక్ష శిబిరాన్ని ఏర్పాటు చేశారు. ఎంపీడీఓ నాతిబుజ్జి, వైద్యాధికారి పి.సౌమ్య పర్యవేక్షణలో శిబిరం నిర్వహించారు. శిబిరంలో ఈసీజీ, 173 రకాల ల్యాబ్ పరీక్షలు నిర్వహించి మందులు పంపిణీ చేశారు. 395 మందికి వైద్య సేవలు అందించి 120 మందికి కంటి వైద్య పరీక్షలు నిర్వహించారు.

రావులపాలెం: మండలంలోని ఈతకోట సచివాలయం-2 పరిధిలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. సర్పంచ్ వై.సుబ్బలక్ష్మి అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమానికి జెడ్పీటీసీ శ్రీనివాసరావు, మాజీ ఎంపీటీసీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి ముఖ్యఅతిథులుగా హాజరై స్టాల్స్‌ను పరిశీలించారు. ఈ క్యాంపులో మొత్తంగా 445 మందికి వైద్య సదుపాయం అందించినట్టు ఎంపీడీఓ రాజేంద్రప్రసాద్ తెలిపారు. కార్యక్రమంలో ఎంపీటీసీలు వి.సుబ్బరాజు, సీతారత్నం, డాక్టర్లు షాయిలేఖ, స్వాతి, హసీనా, రాహుల్ తదితరులు పాల్గొన్నారు.


చిరతపూడిలో టోకెన్‌లు అందిస్తున్న ఎంపీపీ వెంకటేశ్వరరావు


కడలిలో మందులు పంపిణీ చేస్తున్న ఏఎంసీ చైర్‌పర్సన్ రోజారమణి

మలికిపురం: మట్టపర్రులో సోమవారం తహసీల్దార్ ఎల్.నరసింహారావు పర్యవేక్షణలో జగనన్న ఆరోగ్య సురక్ష వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరంలో 400 మంది రోగులకు వైద్య పరీక్షలు చేశారు. ముఖ్యమంత్రి వైద్యం, ఆరోగ్యంపై తీసుకుంటున్న చర్యలకు ప్రజలకు మేలు చేకూరుతోందని ఎంపీటీసీ నల్లి అంజలిదేవి అన్నారు. సర్పంచ్ కడలి దుర్గాదేవి అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పార్టీ గామ శాఖ అధ్యక్షుడు బంగ్రెడ్డి శ్రీనివాసరావు, సచివాలయ కన్వీనర్ కేవీ సుబ్రహ్మణ్యం తదితరులు పాల్గొన్నారు.

అయినవిల్లి: ప్రజలందరూ ఆరోగ్యంగా ఉండాలన్నది సీఎం జగన్‌దని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. సోమవారం మండలంలోని అయినవిల్లి మండలం క్రాప, శంకరాయగూడెంలో ఏర్పాటు చేసిన సురక్ష కార్యక్రమానికి విశేష స్పందన లభించిందన్నారు. ఈ శిబిరాన్ని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు ప్రారంభించారు. సుమారుగా 500 మంది వైద్య పరీక్షలు చేయించుకున్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ సీహెచ్ నాగలక్ష్మమ్మ, ఎంపీడీఓ తాడి శ్రీవెంకటాచార్య, జెడ్పీటీసీ గన్నవరపు శ్రీనివాసరావు, సర్పంచులు బొక్కా కామేశ్వరరావు, బొబ్బిలి సీతాదేవి పాల్గొన్నారు.

ప్రజాభ్యుదయమే ప్రభుత్వ ఆకాంక్ష

ఆలమూరు: ప్రజా సంక్షేమంతో పాటు రాష్ట్రాభివృద్ధికి విశేష కృషి చేస్తూ అర్హులందరికీ సంక్షేమ పథకాలు అందిస్తూ పేదరిక నిర్మూలనే ధ్యేయంగా పనిచేస్తున్న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పరిపాలన దక్షత ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలుస్తోందని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. మండలంలోని సంధిపూడిలో సోమవారం మండల పార్టీ కన్వీనర్ తమ్మన శ్రీనివాసు, పీఏసీఎస్ అధ్యక్షుడు మోటుపల్లి వెంకన్న, గ్రామ కమ కమిటీ అధ్యక్షుడు పోలాబత్తుల చిన్న, యూత్ పార్టీ నేత తోరాటి గోవిందు ఆధ్వర్యంలో నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి విశేష స్పందన లభించింది. ఎమ్మెల్యే జగ్గిరెడ్డి ఇంటింటికి వెళ్లి ప్రభుత్వం అందించిన సంక్షేమ పథకాలను వివరిస్తూ ప్రజలు అడిగిన సమస్యలను పరిష్కరిస్తూ, భవిష్యత్‌లో చేపట్టబోయే కార్యక్రమాలను వివరిస్తూ ముందుకు సాగారు. గ్రామంలో సుమారు రూ.12.43 కోట్లతో సంక్షేమ కార్యక్రమాలు చేపట్టి పేద, మధ్య తరగతి ప్రజలకు అండగా నిలిచిన రాష్ట్ర ప్రభుత్వానికి గ్రామస్తులు కృతజ్ఞతలు తెలియజేశారు. ఎంపీపీ తోరాటి లక్ష్మణరావు, జెడ్పీటీసీ తోరాటి సీతామహాలక్ష్మి, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పిఠాపురం నియోజకవర్గ పరిశీలకుడు చల్లా ప్రభాకరరావు, బూత్ కమిటీ మేనేజర్ నామాల శ్రీనివాసు, గ్రామ సచివాలయ కన్వీనర్ సిద్ధిరెడ్డి శివకాంతకుమారి తదితరులు పాల్గొన్నారు.


సంధిపూడిలో మహిళలకు సంక్షేమ పథకాల్ని వివరిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

సర్వజన సంక్షేమమే లక్ష్యం

రాజోలు: సర్వ జన సంక్షేమమే లక్ష్యంగా సీఎం జగన్‌మోహన్‌రెడ్డి పాలన సాగుతోందని రాజోలు ఎమ్మెల్యే రాపాక వరప్రసాదరావు అన్నారు. సోమవారం శివకోడు 18 ఎకరాల కాలనీలో గడప గడపకూ మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే రాపాక ఆయన కుమారుడు వెంకట్‌రామ్‌తో కలసి నిర్వహించారు. ఇంటింటికీ వెళ్లి ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ఎమ్మెల్యే రాపాక మాట్లాడుతూ 18 ఎకరాల కాలనీ అభివృద్ధికి ఎంతో కృషి చేశామన్నారు. రాజోలు, శివకోడు గ్రామాల్లో ఇల్లు లేని వారిని గుర్తించి వారికి ఇంటి పట్టా ఇచ్చి గృహనిర్మాణాలు చేపట్టామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకంలో భాగంగా వేగవంతంగా ఇళ్ల నిర్మాణ పనులు జరుగుతున్నాయన్నారు. రాబోయే కాలంలో కాలనీల రూపురేఖలు పూర్తిగా మారిపోతాయన్నారు. రాబోయే ఎన్నికల్లో మళ్లీ సీఎంగా జగన్‌మోహన్‌రెడ్డిని విజయపథంలో నిలపాలని కోరారు. సర్పంచ్ నక్కా రామారావు, జెడ్పీటీసీ మట్టా శైలజ, రాజోలు సొసైటీ అధ్యక్షుడు కూనపరెడ్డి రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు కట్టా శ్రీనివాసరావు, మండల ఎస్సీ సెల్ అధ్యక్షుడు చింతాసత్య వరప్రసాద్, జిల్లా గ్రీవెన్స్ సెల్ అధ్యక్షుడు కటకంశెట్టి ఆదిత్య, ముప్పర్తి త్రిమూర్తులు, రాజోలు సర్పంచ్ రేవు జ్యోతి తదితరులు పాల్గొన్నారు.


శివకోడులో మహిళలకు పథకాల బ్రోచర్ ఇస్తున్న ఎమ్మెల్యే రాపాక

విజయమే లక్ష్యంగా కృషి చేయాలి

కొత్తపేట/రావులపాలెం: రాబోయే ఎన్నికల్లో వైఎస్సార్ సీపీ అత్యధిక మెజార్టీతో విజయం సాధించేందుకు పార్టీ, పార్టీ అనుబంధ విభాగాలు సమైక్యంగా కృషి చేయాలని ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి పిలుపునిచ్చారు. వైఎస్సార్ సీపీ న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడిగా అమలాపురానికి చెందిన న్యాయవాది కుడుపూడి అశోక్ నియమితులయ్యారు. ఆయన సోమవారం రావులపాలెం మండలం గోపాలపురంలో ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డిని మర్యాదపూర్వకంగా కలుసుకున్నారు. జగ్గిరెడ్డిని శాలువాతో సత్కరించి పూల మొక్క అందజేశారు. ప్రతిగా జగ్గిరెడ్డి, అశోక్‌ను అభినందిస్తూ శాలువాతో సత్కరించారు. జగ్గిరెడ్డి మాట్లాడుతూ పార్టీ కోసం కష్టపడిన వారికి వైఎస్సార్ సీపీలో తగిన గుర్తింపు లభిస్తుందని, దానికి నిదర్శనమే మీకు న్యాయ విభాగం జిల్లా అధ్యక్ష పదవి అని అన్నారు. అలాగే ప్రతి ఒక్కరికీ పార్టీలో సముచిత స్థానం ఉంటుందన్నారు. ఆయా కులాలకు అనేక సంక్షేమ పథకాలతో ఆర్థిక ప్రయోజనాలు కల్పించిందన్నారు. ఈ విధంగా ప్రజలపై జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వ చిత్తశుద్ధిని ప్రజల్లోకి తీసుకువెళ్లి పార్టీని మరింత బలోపేతం చేయాలని జగ్గిరెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. అశోక్ వెంట అంబాజీపేట మండల పార్టీ అధ్యక్షుడు వాసంశెట్టి చినబాబు తదితరులు ఉన్నారు.


పార్టీ న్యాయ విభాగం జిల్లా అధ్యక్షుడు అశోక్‌ను అభినందిస్తున్న ప్రభుత్వ విప్ జగ్గిరెడ్డి

బీసీ కమ్యూనిటీ హాలుకు శంకుస్థాపన

రావులపాలెం: మండలంలోని రావులపాడు శివారు మల్లయ్యదొడ్డిలో రూ.10 లక్షలతో నిర్మించనున్న బీసీ కమ్యూనిటీ హాల్ భవనానికి సోమవారం ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే చిర్ల జగ్గిరెడ్డి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో జెడ్పీటీసీ కుడుపూడి శ్రీనివాసరావు, సర్పంచ్ మట్టా సత్యదేవి, ఎంపీటీసీ సభ్యురాలు దిడ్ల ఆశా, ఎంపీటీసీ మాజీ సభ్యుడు కర్రి వీర్రెడ్డి, మట్టా బాబ్జీ తదితరులు పాల్గొన్నారు.

మౌలిక సదుపాయాల కల్పనకు కృషి

అయినవిల్లి: గ్రామీణ ప్రాంతాల్లో మౌలిక సదుపాయాల కల్పనకు సీఎం జగన్‌మోహన్‌రెడ్డి కృషి చేస్తున్నట్లు ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు అన్నారు. సోమవారం క్రాప, శంకరాయగూడెం గ్రామంలో జీజీఎంపీ నిధులు రూ.20 లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులను ఎమ్మెల్యే చిట్టిబాబు భూమి పూజ చేసి ప్రారంభించారు. కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ బొక్కా కామేశ్వరరావు, బొబ్బిలి సీతాదేవి, ఎంపీటీసీ గుత్తుల శ్రీరామూర్తి తదితరులు పాల్గొన్నారు.

దొంగతనంపై కేసు

కొత్తపేట: స్థానిక గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న ఇద్దరు వ్యక్తులు ఎలక్ట్రికల్ సామగ్రి చోరీకి పాల్పడ్డారన్న ఫిర్యాదుపై కేసు నమోదు చేసినట్లు ఎస్‌ఐ వి.మణికుమార్ తెలిపారు. పారిశుద్ధ్య కార్మికులు జిత్తుగా రాము, దనాల సత్తిబాబు గత కొన్ని రోజుల క్రితం పంచాయతీలో వీధి దీపాల నిమిత్తం ఉపయోగించే ఎలక్ట్రిక్ సామాన్లను దొంగతనం చేశారని అదే పంచాయతీలో ఎలక్ట్రీషియన్‌గా పనిచేస్తున్న శీలం రామకష్ణ ఇచ్చిన ఫిర్యాదుతో కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.

పంచాయతీ కార్యదర్శిపై అట్రాసిటీ కేసు

స్థానిక పంచాయతీలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుని కులం పేరుతో దూషించారన్న ఫిర్యాదుపై ఆ పంచాయతీ కార్యదర్శిపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసినట్టు ఎస్సై వి.మణికుమార్ తెలిపారు. గత కొంత కాలంగా లంక రమేష్ అనే వ్యక్తి పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికుడుగా పనిచేస్తున్నాడు. రమేష్ విధులకు ఆలస్యంగా హాజరు అవ్వడంతో పంచాయతీ కార్యదర్శి వి.వెంకటరామన్ ఆ వ్యక్తిని కులం పేరుతో దూషించి, దుర్భాషలాడారంటూ అందిన ఫిర్యాదు మేరకు అట్రాసిటీ కేసు నమోదు చేయగా డీఎస్పీ కేవీ రమణ దర్యాప్తు చేస్తున్నట్టు ఎస్సై తెలిపారు.

రామాలయ నిర్మాణానికి రూ.పది లక్షల మంజూరు

ఆలమూరు: మండలంలోని కలవచర్ల శెట్టిబలిజ రామాలయంలోని విగ్రహాలకు జీర్ణోద్ధరణ పూజలు సోమవారం జరిగాయి. రామాలయాన్ని పునర్నిర్మించాలన్న గ్రామ పెద్దల నిర్ణయం మేరకు ఆలయ కమిటీ జీర్ణోద్ధరణ పూజలను భక్తులు చేపట్టారు. ఆలయ పరిసరాల్లో ఏర్పాటు చేసిన బాలాలయంలో నిర్వహించిన రామాలయం జీర్ణోద్ధరణ పూజా కార్యక్రమానికి కొత్తపేట ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఆలయ పునఃనిర్మాణానికి భూమి పూజ చేశారు. టీటీడీ నిధుల నుంచి రూ.పది లక్షల నిధులు మంజూరు చేయంచినట్లు ఎమ్మెల్యే జగ్గిరెడ్డి పేర్కొన్నారు. ఆలయ నిర్మాణానికి అన్ని విధాలా సహకరిస్తానని ఆయన హామీ ఇచ్చారు. వైఎస్సార్ సీపీ రాష్ట్ర సేవాదళ్ సంయుక్త కార్యదర్శి చల్లా ప్రభాకరరావు, గ్రామ కమిటీ అధ్యక్షుడు కురుపూడి లోవ సత్యనారాయణ, ఏఎంసీ చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, పీఏసీఎస్ చైర్మన్ నెక్కంటి వెంకట్రాయుడు, ఏజీపీ నామాల శ్రీనివాసు, వనుం జార్జిబాబు, జుత్తుక శ్రీనివాసు, యనమదల శ్రీనివాసు, శెట్టిబలిజ సంఘ నాయకులు పాల్గొన్నారు.


కలవచర్లలోని రామాలయం వద్ద పూజలు నిర్వహిస్తున్న ఎమ్మెల్యే జగ్గిరెడ్డి

బాలాత్రిపుర సుందరీ నమోస్తుతే..

పి.గన్నవరం/మామిడికుదురు/అంబాజీపేట/కొత్తపేట/ఆత్రేయపురం: దేవీ నవరాత్రుల సందర్భంగా జి.పెదపూడిలోని వైష్ణవి కనకదుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. తాటికాయవారిపాలెం కనకదుర్గమ్మ గాయత్రిదేవిగా దర్శనమిచ్చారు. మామిడికుదురు విజయదుర్గమ్మ బాలాత్రిపుర సుందరిగా, పెదపట్నంలంక కనకదుర్గమ్మ బ్రహ్మచారిణిగా దర్శనమిచ్చారు. చెడుపై మంచి సాధించిన విజయమే విజయదశమి అని ఎమ్మెల్యే కొండేటి చిట్టిబాబు పేర్కొన్నారు. దేవీ శరన్నవరాత్రోత్సవాల్లో భాగంగా పెదపట్నంలంక కనకదుర్గమ్మను సోమవారం ఎమ్మెల్యే దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంబాజీపేట విజయకనకదుర్గ, వాసవీ కన్యకాపరమేశ్వరి అమ్మవార్లు గాయత్రీదేవిగా దర్శనమిచ్చారు. కొత్తపేట బొరుసువారిసావరం విజయకనకదుర్గాదేవి, వాసవీ కన్యకా పరమేశ్వరిదేవి బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు. అలాగే మండలంలోని పలు గ్రామాల్లో ఆలయాలు, ఉత్సవ పందిళ్లలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆత్రేయపురం మండలంలోని పలు ఆలయాల్లో అమ్మవార్లు బాలాత్రిపుర సుందరిగా దర్శనమిచ్చారు.


జి.పెదపూడిలో బాలాత్రిపుర సుందరీదేవిగా అమ్మవారు

ఆక్రమణ యత్నంపై ఎస్పీకి ఫిర్యాదు

రాజోలు: పాలగుమ్మిలోని 40 సెంట్ల కొబ్బరితోటను అదే గ్రామానికి చెందిన టీడీపీ నాయకుడు చుట్టుగుళ్ల సత్యనారాయణ ఆక్రమించేందుకు ప్రయత్నిస్తున్నారని జిల్లా ఎస్పీకి మామిడికుదురు మండలం మొగలికుదురు గ్రామానికి చెందిన కూర్మా నాగేశ్వరరావు సోమవారం ఫిర్యాదు చేశారు. పాలగుమ్మిలో తన మేనత్త నాగరత్నంకు రెండు ఎకరాల 47 సెంట్ల కొబ్బరితోట ఉందని, దానిలో దింపు తీస్తుండగా సత్యనారాయణ వచ్చి అడ్డుకున్నాడని వివరించారు. నాగరత్నం అమెరికాలో ఉండడంతో ఆమె భూములకు తాను సంరక్షుడిగా వ్యవహరిస్తున్నానన్నారు. భూయజమాని అమెరికాలో ఉన్నారని తెలిసి 40 సెంట్ల భూమికి తప్పుడు రిజిస్ట్రేషన్ ధ్రువపత్రాలు సృష్టించి కొబ్బరితోటను ఆక్రమించే ప్రయత్నం చేస్తున్నారని ఫిర్యాదులో పేర్కొన్నారు. తప్పుడు రిజిస్ట్రేషన్‌పై జిల్లా కలెక్టర్, స్టాంప్స్ అండ్ రిజిస్ట్రేషన్ శాఖ, రీజినల్ విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు.

ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గం ఎంపిక

మలికిపురం: స్థానిక డిగ్రీ కళాశాల, మలికిపురం మండల ఏఐఎస్ఎఫ్ నూతన కార్యవర్గ ఎంపిక సోమవారం జరిగింది. మలికిపురం పూలే-అంబేడ్కర్ భవనంలో స్థానిక ఏఐఎస్ఎఫ్ శాఖ, డిగ్రీ కళాశాల విద్యార్థుల సమావేశంలో ఈ మేరకు పై ఎంపిక నిర్వహించారు. ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర మాజీ నాయకుడు దేవ రాజేంద్రప్రసాద్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఏఐఎస్ఎఫ్‌కు ఉన్న ఘన చరిత్ర గురించి ఆయన వివరించారు.